
## పోలీస్ మీట్‌లో కానిస్టేబుల్‌కు స్వర్ణం


పతకం అందుకుంటున్న కానిస్టేబుల్ నవీన్

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 6: స్థానిక డీఎస్పీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నవీన్, జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సంపాదించారు. ఆయనను డీఎస్పీ చంద్రభాను, సీఐ సత్యనారాయణ, కమాండెంట్ శివ ప్రసాద్, కోచ్‌లు కావేటి రమేష్, చీమల సుజాత, చింతా నాగరాజు, కావేటి భార్గవ్, శ్రీనివాస్ అభినందించారు.

## భూనిర్వాసితులకు పరిహారం చెల్లించాలి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 6: ఇల్లెందు ఏరియా జేకే 5 ఓపెన్‌కాస్ట్ విస్తరణతో భూములు కోల్పోతున్న వారికి పునరావాస చట్టం-2013 ప్రకారం పరిహారం చెల్లించాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు గురువారం కొత్తగూడెంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం ఇచ్చారు. అబ్దుల్ నబి, హరికృష్ణ, క్లింట్‌రోజ్, సారయ్య, సురేందర్, సదరం మహేష్, లాలు, దేవరకొండ శంకర్, మంచాల వెంకటేశ్వర్లు, నజీర్ అహ్మద్, వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సంక్షేమంపై సీఎంకు వినతి


ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న మంత్రి సీతక్క, ఎంపీ, ఎమ్మెల్యేలు

ఇల్లెందు, ఫిబ్రవరి 6: ఆదివాసీల సంక్షేమంపై దృష్టి సారించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీ, రాష్ట్ర మంత్రి సీతక్క గురువారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, మాలోత్ రాందాస్‌నాయక్ పాల్గొన్నారు.

## క్షయ, కుష్ఠు వ్యాధులపై అవగాహన


మాట్లాడుతున్న డాక్టర్ దినేష్

టేకులపల్లి, ఫిబ్రవరి 6: సులానగర్ పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో క్షయ,కుష్ఠు వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గురువారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లి,కొత్తతండా(జి) గ్రామాలలో క్షయ,కుష్ఠు వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో డాక్టర్ దినేష్ మాట్లాడుతూ క్షయ,కుష్ఠు వ్యాధుల వ్యాప్తిపై అవగాహన కల్పించారు.అలాగే పీహెచ్‌సీ సిబ్బందికి సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు

పాల్వంచ, ఫిబ్రవరి 6: వ్యక్తిత వికాసంపై స్థానిక గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సును ఎన్ఎస్ఎస్ విభాగం గురువారం నిర్వహించింది. కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రిన్సిపాల్ అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ సంగీత పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

పాల్వంచ, ఫిబ్రవరి 6: ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న జరిగే 'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమ ప్రచార వాల్ పోస్టర్‌ను గురువారం పాల్వంచ నటరాజ్ సెంటర్‌లో, పాల్వంచ మండలం రెడ్డిగూడెంలో ఆవిష్కరించారు. వీరమల్ల రాములు, జె.సీతారామయ్య, గౌని నాగేశ్వరరావు, సోమ వినోద, మంకెన వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, MANDAPATI CHANDRASEKHRA REDDY (Old Name), S/o. Mandapati Raghupathi Reddy, R/o. 1/169, Beerapalli (Vill & Post), Vemsoor (Mandal), Khammam Dist-507 164, T.S. Hence, I have Changed My Name to MANDAPATI CHANDRASHAKER REDDY (New Name), hereafter My Name is Known as MANDAPATI CHANDRASHAKER REDDY (New Name).
NT-330463

CHANGE OF NAME

★I, NAHEED CHANGED MY NAME AS NAHEED BEGUM W/O. MOHAMMED JAVEED IQBAL R/O. H.NO: 5-14-17, COOLI LINE, KOTHAGUDEM -507101, BHADRADRI KOTHAGUDEM DIST., TG
KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

### కలెక్టర్ జితేష్ వి పాటిల్


మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 6: ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి చాటాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని హనుమాన్ బస్తీలో గుజ్జుల సుధాకర్‌రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ పోటీలను గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇందూరి రవికుమార్, కార్యదర్శి సావిత్రి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలి

### ఐటీడీఏ డీడీ మణెమ్మ


చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీడీ మణెమ్మ

కరకగూడెం, ఫిబ్రవరి 6: ఆశ్రమ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక బోధన అందించాలని ఐటీడీఏ డీడీ మనెమ్మ అన్నారు. ఆమె గురువారం చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజనం, స్టోర్ రూమ్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న వేళ విద్యార్థుల నైపుణ్య సామార్థ్యాలను మెరుగుపరచలాన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ప్రాథమిక స్థాయి నుంచి ఇతర తరగతులు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో సమస్యలపై దృష్టి సారించాలి

### డీఎల్పీ సుధీర్‌కుమార్


రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పీ సుధీర్‌కుమార్

పినపాక, ఫిబ్రవరి 6: గ్రామ పంచాయతీల్లో సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్పీ సుధీర్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని పలు పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీవో వెంకటేశ్వరరావుతో కలిసి ముందుగా సీతారామపురం పంచాయతీని పరిశీలించారు. పంచాయతీలో డంపింగ్ యార్డు, శ్మశానవాటిక, కంపోస్ట్ ఎరువు తయారు విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. తడి, పొడి చెత్తగా వేరు చేసి కంపోస్టు ఎరువుగా మార్చే విధానంపై సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు. కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్యలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లీకేజీ పనులు ఉంటే సత్వరమే పరిష్కారించాలని ఆదేశించారు. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత పంచాయతీ సిబ్బందిదే నని గుర్తు చేశారు. అనంతరం పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్నులను సకాలంలో వసూలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 6: సింగరేణి సంస్థలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిందని, కార్మిక సమస్యలు పరిష్కారం కావడం లేదని, క్రమశిక్షణ లోపించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఆయన గురువారం బాబూ క్యాంప్‌లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ''తనకుఎక్స్‌టెన్షన్ వచ్చిందో లేదోనని సీఎండీనే సందిగ్ధంలో ఉన్నారు. సంస్థలోని ఇద్దరు డైరెక్టర్ల పదవీ కాలం ముగిసినప్పటికీ ఎక్స్‌టెన్షన్ ఇవ్వలేదు. కొత్తవారి నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించలేదు. సంస్థ చరిత్రలో ఈ పరిస్థి ఇదే మొదటిసారి'' అని అన్నారు. దీని కారణంగా, సింగరేణి కార్మికుల సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని, బొగ్గు ఉత్పత్తికి కూడా తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల ఆదేశాలతో అధికారులు పనిచేస్తున్నారని, కార్మిక సంఘాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా, సింగరేణి బొగ్గు బ్లాకులను సింగరేణికే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం/యాజమాన్యం గట్టిగా నిలబడడం లేదని తప్పుబట్టారు. సింగరేణిని కాపాడుకుందామనే ఆలోచన కూడా కనిపించడం లేదని, సంస్థ మనుగడనే ప్రశ్నార్ధకంగా మార్చాయని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తీరు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగేందుకు సీపీఐ, ఏఐటీయూసీ సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్, వట్టికొండ మల్లికార్జున్‌రావు, వంగా వెంకట్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మున్సిపాలిటీకి తుది రూపు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 6: కొత్తగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీకి మరో నెల రోజుల్లో తుది రూపు పూర్తవుతుందని కమిషనర్ కొడాలి సుజాత తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె గురువారం విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ ప్రాంతాలతో కూడిన మ్యాప్ ముందుగా సిద్ధమవుతుందని అన్నారు. ఆ తర్వాత, వార్డులను విభజిస్తామన్నారు. ఇప్పటికే అశ్వారావుపేట, పేరాయిగూడెం, గుర్రాల చెరువు పంచాయతీల్లో పనిచేసిన కార్మికులు, సిబ్బంది వివరాలతో నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు చెప్పారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 6: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బుచ్చన్నగూడెంలో గురువారం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లో ఈ నెల 20న జరిగే ప్రజాప్రదర్శను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ధర్మరాజు, రామారావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

## పరీక్షల ఒత్తిడిపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న జవ్వాది వెంకటేశ్వరబాబు

టేకులపల్లి, ఫిబ్రవరి 6: పదవ తరగతి వార్షిక పరీక్షలపై మండలంలోని కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంపాక్ట్ క్లబ్ అధ్యక్షుడు జవ్వాది వెంకటేశ్వరబాబు గురువారం అవగాహన కల్పించారు. పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో వివరించారు.

## బాల మేళా ప్రదర్శనలు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 6: మండలంలోని తోగ్గూడెం, తిరుమలకుంట, గుర్రాల చెరువు, వడ్డె రంగాపురం, వినాయకపురం పాఠశాలల్లో గురువారం బాల మేళా ప్రదర్శనలు జరిగాయి. బోధనభ్యాస సామాగ్రిని ఎంఈవో ప్రసాద రావు పరిశీలించారు. కాంప్లెక్స్ హెచ్ఎం సాహినా బేగం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

చంద్రుగొండ, ఫిబ్రవరి 6: చంద్రుగొండకు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వెంకటాచారి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ యూనియన్ బాధ్యులు గురువారం రూ.6,000 అందజేశారు. దాసరి కృష్ణ, ఆసిఫ్, పాషా, బగుడు రాములు, చాపలమడుగు సతీష్, రాము, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్‌పై సంపూర్ణ విశ్లేషణ


అవగాహన కల్పిస్తున్న ఎంఈవో ప్రభుదయాళ్

కొత్తగూడెం గణేష్ టెంపుల్, ఫిబ్రవరి 6: స్థానిక రామవరం ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై హెచ్ఎం/ఎంఈవో ప్రభుదయాళ్ గురువారం అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 6: ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి పంచాయతీలోన కార్మికులు.. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఆయన పంచాయతీ రాజ్ శాఖ మంత్రితో ఫోన్‌లో మాట్లాడారు.

## విద్యార్థులకు క్రీడాపోటీలు

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 6: లక్ష్మీదేవిపల్లి(ఎస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు (బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్) జరిగాయి. విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అందించారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు వెంకట్, ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలు, డంపింగ్ యార్డుల పరిశీలన


మాట్లాడుతున్న ఎంపీడీవో విజయభాస్కర్

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 6: మండలంలోని తోగ్గూడెం, తండాలోని నర్సరీలను, డంపింగ్ యార్డులను ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఏపీవో రంగా, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీల సందర్శన

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 6: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని సీహెచ్‌పీని, కోయగూడెం ఓసీని మార్కెటింగ్ జీఎం డీఆర్ ప్రసాద్ గురువారం సందర్శించారు. త్వరలోనే ఉద్యోగ విరమణ చేయనున్న ఆయనను జీఎం కృష్ణయ్య సత్కరించారు. ఎస్‌వోటు జీఎం రామస్వామి, ఏజీఎం గిరిధర్‌రావు, ఇంజినీర్ నరసింహరాజు, డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు, డీజీఎం (సివిల్) రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ విద్యాచందన


విద్యార్థినులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విద్యాచందన

పాల్వంచ. ఫిబ్రవరి 6: పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన గురువారం రాత్రి అకస్మికంగా సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. వంట గదులను పరిశీలించారు. మెనూ అమలుపై ఆరా తీశారు. టాయిలెట్స్‌ను పరిశీలించారు. వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వసతి గృహం నిర్వాహకులను ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## లక్కినేనికి పరామర్శ



లక్కినేనిని పరామర్శించిన హరిప్రియ, దిండిగాల

ఇల్లెందు, ఫిబ్రవరి 6: టేకులపల్లి రైతుల ఇచ్చిన ఫిర్యాదుతో మూడు రోజుల కిందట ఇల్లెందు సబ్ జైలుకు వెళ్లిన డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు అస్వస్థులయ్యారు. ఇల్లెందు ప్రభుత్వాసుపత్రికి జైలు సిబ్బంది తరలించారు. ఆయనను గురువారం ఉదయం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, బీఆర్ఎస్ నాయకుడు దిండిగాల రాజేందర్ పరామర్శించారు. నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, చీమల సత్యనారాయణ, దాస్యం ప్రమోద్, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేష్ పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఏఆర్ ఎస్ఐ ఆత్మహత్య

పినపాక, ఫిబ్రవరి 6: మండలంలోని ఏడూళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్‌లో ఏఆర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నర్సయ్య(35) గురువారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా పస్రా మండలం గోవిందరావుపేట గ్రామానికి చెందిన నర్సయ్య ఏఆర్ ఎస్ఐగా బయ్యారంలో విధులు నిర్వహిస్తున్నాడు. భార్య సునిత ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తుంది. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాల నేపథ్యంలో తరచూ గొడవలు జరుగుతున్నట్లు మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే నర్సయ్య తన స్వగ్రామంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. భార్య సునితపై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## నేడు కరకగూడెంలో విద్యుత్ అంతరాయం

కరకగూడెం, ఫిబ్రవరి 6: కరకగూడెం మండల వ్యాప్తంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు మండల సబ్‌స్టేషన్ ట్రాన్స్‌కో ఏఈ నరేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఉపకేంద్రంలో 33/11 కేవీలో మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి


నివాళి అర్పిస్తున్న పార్టీ నాయకులు

భద్రాచలం, ఫిబ్రవరి 6: కామ్రేడ్ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భద్రాచలంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్షేత్ర స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదలు, ఉద్యోగులు కార్మికులు, రైతాంగం సమస్యలను పట్టించుకోవడం లేదని, కార్పోరేట్ ప్రయోజనాలను కాపాడే విధంగా బడ్జెట్‌ను రూపొందించారని ప్రజా ప్రయోజనాలను విస్మరించారన్నారు. కార్యక్రమంలో ఎంబీ నర్సారెడ్డి, కె.బ్రహ్మాచారి. బండారు శరత్‌బాబు, బీబీజీ తిలక్, వై.వెంకటరామారావు, డి.సీతాలక్ష్మి పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి మాలలకు నమ్మక ద్రోహం చేశారు

భద్రాచలం, ఫిబ్రవరి 6: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నమ్మి ఓట్లు వేస్తే మాలలకు నమ్మక ద్రోహం చేశారని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్‌రాజు విమర్శించారు. భద్రాచలంలో గురువారం జరిగిన మాలమహానాడు నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలలు కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఓట్లు వేశాక వంచిందని అన్నారు. కార్యక్రమంలో జయరాజు, కనకరాజు, దశంబాబు, శ్యామ్, నాని, జిమ్మి, సామెల్ పాల్గొన్నారు.

## ముగ్గురు వాహనదారుల అరెస్ట్

భద్రాచలం, ఫిబ్రవరి 6: భద్రాచలంలో కొన్ని రోజులుగా బైక్‌లను వేగంగా నడుపుతూ పట్టణ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ముగ్గురు యువకులను గురువారం పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో పలువురు వాహన చోదకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ వీరి కోసం మూడు రోజులుగా తిరుగుతూ గురువారం పట్టుకొని ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో ఆసుపత్రి కార్మికుల ధర్నా


వైద్యశాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

భద్రాచలం, ఫిబ్రవరి 6: భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలలో పని చేసే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు గురువారం వైద్యశాల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వైద్యశాల సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ.. వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా సకాలంలో ఇవ్వకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నెల 15 లోపు పెండింగ్ వేతనాలు విడుదల చేయకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.శివాజీ, అజయ్‌కుమార్, రాఘవయ్య, వైద్యశాల కార్మిక సంఘం నాయకులు రమ, రమణమ్మ, కృష్ణ, నరేంద్ర, రమేష్, వరలక్ష్మి, అజంలి కుమారి, జయమ్మ పాల్గొన్నారు.